



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
జూన్ 3, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# తెలంగాణ 'పంట'తో దేశానికి దిక్సూచి



## రైతు సంక్షేమమే రాష్ట్రాభివృద్ధికి పునాది: సీఎం రేవంత్

**యాసంగి ధాన్య సేకరణలో దేశంలో తెలంగాణదే అగ్రస్థానం**

**వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు త్వరలో శ్రీకారం**

**సెప్టెంబర్ 17 నాటికి మరో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి**

**ఉద్యోగాల భర్తీకి నిరంతర నోటిఫికేషన్లు.. ఈ నెలలోనే కొత్త ప్రకటనలు**

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా తెలంగాణ**

"రైతులు, యువత, ఆడబిడ్డల ఆకాంక్షలు నెరవేర్చేందుకు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద వర్గాల సమగ్ర అభివృద్ధికి రెండున్నరేళ్లుగా నిరంతరం శ్రమిస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమానికి సమపాళ్లలో ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం"

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి దిశగా కీలక కార్యాచరణను ప్రకటించారు. వ్యవసాయం నుంచి పారిశ్రామిక రంగం వరకు, ఉపాధి నుంచి మౌలిక వసతుల వరకు ప్రతి రంగంలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ముఖ్యమంత్రి, తెలంగాణ రైతాంగం సాధిస్తున్న విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్ర భూములు అన్ని రకాల పంటల సాగుకు అనుకూలమని, రైతులు కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా కూరగాయలు, పండ్లు, వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

### ధాన్య ఉత్పత్తిలో తెలంగాణ జైత్రయాత్ర

2025--26 సంవత్సరంలో రాష్ట్రంలో 236.87 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి నమోదైందని సీఎం వెల్లడించారు. గత రెండున్నరేళ్లలో ధాన్య కొనుగోళ్ల కోసం ప్రభుత్వం రూ.82,840 కోట్లు ఖర్చు చేసిందన్నారు. యాసంగి సీజన్‌లో మాత్రమే 63.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.11,903 కోట్లు జమ చేసినట్లు వివరించారు. దేశవ్యాప్తంగా యాసంగిలో సేకరించిన మొత్తం ధాన్యంలో తెలంగాణ వాటా 60 శాతం ఉండటం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. మొక్కజొన్న, జొన్నల సాగులో రైతులు కొత్త రికార్డులు సృష్టించారని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.


### భూకబ్జాలపై ఉక్కుపాదం

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములు, చెరువులను కాపాడే దిశగా హైడ్రా ద్వారా పెద్ద ఎత్తున చర్యలు చేపట్టినట్లు సీఎం తెలిపారు. ఇప్పటివరకు రూ.60 వేల కోట్ల విలువైన 1,045 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. మూసీ ప్రక్షాళన,

(మిగతా 2వ పేజీలో)

## 2027 గోదావరి పుష్కరాలు చరిత్రలో నిలిచిపోవాలి: చంద్రబాబు

2027 గోదావరి పుష్కరాలను అట్టహాసంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశం



2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా అత్యంత ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో మంత్రుల కమిటీ, ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామని, ఇది యాత్రికులకు అదనపు ఆకర్షణగా నిలుస్తుందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ధవళేశ్వరం నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు ఉన్న ప్రాంతాన్ని 'అఖండ గోదావరి కారిడార్'గా అభివృద్ధి చేయాలని సూచించారు. పుష్కరాల కోసం అభివృద్ధి చేసే అన్ని మౌలిక సదుపాయాలు గోదావరి బేసిన్ ప్రాంతానికి శాశ్వత ఆస్తులుగా మారాలని ఆకాంక్షించారు. ఈ పుష్కరాలతో రాజమహేంద్రవరం ఒక ప్రధాన మహానగరంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో మొత్తం 525 ఘాట్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పుష్కరాలకు దాదాపు 9.95 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. యాత్రికుల సౌకర్యార్థం రహదారి, రైల్వే ట్రాఫిక్ నిర్వహణపై దృష్టి పెట్టాలని, పుష్కర ఘాట్లకు క్రమపద్ధతిలో నంబర్లు కేటాయించాలని ఆదేశించారు. ప్రత్యేక రైళ్లు, కేంద్రం నుంచి ఆర్థిక సహాయం కోరుతూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాయాలని అధికారులకు సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన క్షేత్రస్థాయి పర్యటన సిఫార్సులను కూడా ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. జూన్ 24 నాటికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని, ఆ తర్వాత పుష్కరాలకు అధికారికంగా కౌంట్‌డౌన్ ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు.



## తెలంగాణలో అమల్లోకి అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026

**మంగళవారం నుంచి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**వృత్తిపరమైన విధుల్లో న్యాయవాదులకు రక్షణ కల్పించడమే లక్ష్యం**

**న్యాయవాది మొయిజుద్దీన్ హత్య జరిగిన కొద్ది రోజులకే చట్టం అమలు**

## ఆగస్టు 6 లోపు ట్యాంక్ బండ్‌పై ప్రొ. జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి: కవిత

**జయశంకర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్న కవిత**

**అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్**

**డిమాండ్లను నెరవేర్చకపోతే భారీ ఉద్యమం చేస్తామని హెచ్చరిక**



## ఓట్ల గల్లంతుపై మీడియా దృష్టి పెట్టాలి: భట్టి విక్రమార్క

**అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న మల్లు భట్టి**

**రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రత్యర్థులే లేరని వ్యాఖ్య**

**బీజేపీ రైతు వ్యతిరేక పార్టీ అని విమర్శ**





## ఢిల్లీ ఖజానాగా తెలంగాణ

**హైకమాండ్ కోసం రాష్ట్ర సంపద దోపిడీ: బీజేపీ ధ్వజం**

**'ఒక అవినీతి పాలన పోయింది.. మరో అవినీతి సర్కార్ వచ్చింది'**

**ఆవిర్భావ వేడుకల వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శల వెల్లువ**

**పవన్ సభకు అనుమతి నిరాకరణపై ఆగ్రహం**

**'వికసిత్ తెలంగాణ'తోనే అమరవీరుల ఆకాంక్షల సాధన: కమలనాథులు**

న్యూఢిల్లీ, జూన్ 3: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జాతీయ రాజధానిలో రాజకీయ వేడిని రాజేశాయి. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ జాతీయ, రాష్ట్ర నేతలు

(మిగతా 2వ పేజీలో)

## పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు: మంత్రి పొన్నం ప్రభాకర్

**పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్**

**రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన పవన్ సభ పెట్టడంపై ఆగ్రహం**


**ఆవిర్భావ దినోత్సవాన పవన్ సభకు అనుమతి నిరాకరించిన పోలీసులు**

**పవన్ ఒక పెయిడ్ ఆర్టిస్ట్ అంటూ పొన్నం తీవ్ర విమర్శలు**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే ఇక్కడ సభలు నిర్వహించుకోవాలని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగడాన్ని మేం ఆపడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే హైదరాబాద్‌లో సభ పెట్టాలనుకోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 'నవ నిర్మాణ సంకల్ప సభ' నిర్వహించాలని

(మిగతా 2వ పేజీలో)



## కర్ణాటక ముఖ్యమంత్రిగా నేడు డీకే శివకుమార్ ప్రమాణం

**సిద్ధరామయ్య యుగానికి ముగింపు.. కాంగ్రెస్‌లో కొత్త శక్తి**

**మంత్రివర్గంలో పాత-కొత్తలకు సమతూకం**

**ఉప ముఖ్యమంత్రి పదవులపై చివరి క్షణం వరకు ఉత్కంఠ**

**ఖర్గే, రాహుల్ సమక్షంలో అధికార మార్పిడి**

# నిజాయితీ జర్నలిజానికి చిరునామా.. ఆధ్యాత్మిక సేవకు మారుపేరు.. పాలకుర్ల యాదయ్య గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



సంస్థాన్ నారాయణపురం ప్రాంతంలో జర్నలిజం, సామాజిక సేవ, ఆధ్యాత్మిక సేవల రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్న ఎన్‌టీవీ సీనియర్ రిపోర్టర్, శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పాలకుర్ల యాదయ్య గౌడ్ (సూర్య) జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు, మిత్రులు, గ్రామ యువత, గౌడ సంఘం నాయకులు కేక్ కట్ చేయించి, చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్భయ జర్నలిస్టుగా ప్రజల మనసుల్లో స్థానం

పాత్రికేయులు మాట్లాడుతూ, యాదయ్య గౌడ్ ప్రాంతంలో జరిగే అనేక సంఘటనలను నిష్పాక్షికంగా, నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువస్తూ అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.వారి కలం -- వారి బలం ఎల్లప్పుడూ నిజం వైపే నిలుస్తుంది అంటూ ఆయన జర్నలిజం పట్ల ఉన్న నిబద్ధతను ప్రశంసించారు.

## ఆలయ అభివృద్ధికి దశాబ్ద కాలంగా సేవ

శివభక్తులు మాట్లాడుతూ, యాదయ్య గౌడ్ ప్రాచీన శివాలయ అభివృద్ధికి దశాబ్ద కాలంగా విశేష కృషి చేశారని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యుడిగా, ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా వివిధ హోదాల్లో సేవలందించిన ఆయన ప్రస్తుతం శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## గౌడ సంఘ అభ్యున్నతికి నిరంతర కృషి

గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ, గౌడ కులస్తుల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం యాదయ్య గౌడ్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కల్లుగీత కార్మికుల సమస్యలు, సంక్షేమ పథకాలు, ప్రమాదవశాత్తు మరణించిన కార్మిక కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా వంటి అంశాలపై తన వార్తా కథనాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి, బాధిత కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తుచేశారు.

## పలు బాధ్యతల్లో విశిష్ట సేవలు

చౌటుప్పల్ ఎన్‌టీవీ రిపోర్టర్–సూర్య డిజిటల్ స్టూడియో ప్రొప్రైటర్–శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్–యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు–శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యుడు–గౌడ సంఘ మాజీ అధ్యక్షుడు–శ్రీ శివాలయ మాజీ అధ్యక్షుడు

## సంస్థాన్ నారాయణపురం ఫోటోగ్రాఫర్స్ మండల మాజీ అధ్యక్షుడు

జర్నలిజం, సామాజిక సేవ, ఆధ్యాత్మిక సేవలతో ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్న పాలకుర్ల యాదయ్య గౌడ్‌కు ఈ జన్మదినం మరిన్ని విజయాలు, ఆయురారోగ్యాలు, ఆనందాలు, ఉన్నత శిఖరాలను అందించాలని ఆకాంక్షిస్తూ...పలువురు నేతలు,కుల సంఘాల నాయకులు ,పాత్రికేయులుహృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# సామానగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

### - అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు భక్తులు ముందుకు రావాలి- రాపర్తి రవీందర్ నాయి

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో



వనస్థలిపురం సామానగర్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ రాపర్తి రవీందర్ నాయి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ నాయి మాట్లాడుతూ ప్రతి మంగళవారం దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో దేవాలయంలో ఉచితంగా నాణ్యమైన, రుచికరమైన, అన్న ప్రసాదాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మంగళవారం జరిగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టే భక్తులు ఆలయ కమిటీని సంప్రదించాలని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో శ్రీలక్ష్మి, కళ్యాణ్, లావణ్య, మంజు, ఏ శంకర్, ఎన్ మధు తదితరులు పాల్గొన్నారు



# తాజ్‌పూర్ లో 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రం ఎందరో అమరవీరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షలు మరియు సుదీర్ఘ పోరాట ఫలితంగా ఏర్పడిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం బతుకమ్మ వంటి సాంప్రదాయ పండుగలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, తెలంగాణ యాసకు ప్రత్యేక గౌరవం దక్కిందని తెలిపారు.అదేవిధంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించి రాష్ట్ర సాధనకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర జాతిపిత కేసీఆర్ సేవలను ఈ సందర్భంగా స్మరించారు. దాదాపు ఆరు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు కలలుగన్న ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేశారని, "కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో" అనే నినాదంతో ఉద్యమాన్ని ముందుకు నడిపించి తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేశారని తెలిపారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరవకూడదని, భవిష్యత్ తరాలకు వారి పోరాట స్ఫూర్తిని తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.గ్రామ అభివృద్ధి, ముఖ్యంగా విద్యా రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన తెలిపారు. తమ సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి



చేస్తున్న నేపథ్యంలో గతంలో 54 మంది మాత్రమే ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 87 మందికి చేరడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య, మౌలిక వసతులు, నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దామని, మరింత విస్తృత స్థాయిలో అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ స్థలాభావం కారణంగా ప్రస్తుతం ఉన్న భవనాన్నే అన్ని హంగులతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి ఆదర్శ విద్యా సంస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా తాజ్‌పూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, అందరూ కలిసి పనిచేస్తే గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లవచ్చని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది ఆరోగ్య భద్రత రీత్యా వారికి శానిటైజర్ లు, మాస్కులు, గ్లౌస్ లు, మాస్కులు, సబ్బులు తదితర వస్తువులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు,ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబ్ యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మరపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కే హైమద్, పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు వరిగంటి రమేష్, వరిగంటి వేణు, రాంపల్లి నాగరాజు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాటసింగారం పండ్ల మార్కెట్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - జాతీయ జెండా ను ఆవిష్కరించిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

ఎల్బీనగర్ 2 జూన్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అమరుల ఆశయ సాధన కోసం అందరం తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో పునరంకితమవుదామని చిలుక మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు మేకం లక్ష్మి, అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, బండి మధుసూదన్ రావు, తో పాటు మార్కెట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి- కపిల్ కుమార్ అగర్వాల్

### - రాష్ట్రఅన్ని రంగాల్లో విశేష పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ తెలంగాణ ఒక బంగారు పక్షి లాంటి రాష్ట్రం దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఇక్కడ ఉపాధి పొందుతూ, తమ కుటుంబాలను గౌరవప్రదంగా పోషించుకుంటున్నారు. తెలంగాణ అందరికీ సమాన అవకాశాలు కల్పించే ఈ తెలంగాణ నేల అన్నారు. ఈ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి.మనమంతా కలిసికట్టుగా పనిచేసి తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దాం." అని పేర్కొన్నారు.జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం మరియు సామాజిక ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఆవిర్భవించినప్పటి నుండి అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఆయన అన్నారు.

## తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి: వల్లారపు శ్రీనివాస్ ......తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 2: దశాబ్దాల పోరాటం, వేలాది మంది ఉద్యమకారుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిలకలగూడలోని గాంధీ విగ్రహం వద్ద టీడీపీ సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు జి.వి. కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాటం అనంతరం తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. తెలంగాణ సాధన కోసం శ్రీకాంతాచారి మొదలుకొని వందలాది మంది యువకులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాల సంక్షేమంపై గత ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తెలంగాణ అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టి వారికి అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# 2028లో బహుజన ముఖ్యమంత్రి సాధనే లక్ష్యం: ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 2: తెలంగాణలో బహుజనులకు రాజకీయ అధికారం దక్కాలంటే బహుజన ముఖ్యమంత్రి పదవి సాధించాల్సిన అవసరం ఉందని ఆర్‌పీఐ (భీమ్‌రావ్ అంబేద్కర్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తార్నాకలోని ఆర్‌పీఐ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.తెలంగాణ రాజకీయ కూటమి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్‌రావ్ అంబేద్కర్) ప్రధాన లక్ష్యం 2028 నాటికి బహుజన ముఖ్యమంత్రిని సాధించడమేనని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దశాబ్దాల పాటు ఒకే సామాజిక వర్గానికి చెందిన నాయకులు ముఖ్యమంత్రులుగా కొనసాగారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా పరిమిత వర్గాలకే అధికారం కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బహుజన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం, పాలనా అధికారం దక్కాల్సిన అవసరం ఉందన్నారు. ఈ లక్ష్య సాధన కోసం రాజకీయ పార్టీలు, సామాజిక సంఘాలు, కుల సంఘాలు, ప్రజా సంస్థలను కలుపుకొని విస్తృత ఐక్య వేదికను నిర్మించి రాజకీయ పోరాటం చేపడతామని తెలిపారు.బహుజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం రావాలంటే వారికి రాజ్యాధికారం అవసరమని, ఆ దిశగా 2028 ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకొని తమ కూటమి కార్యాచరణ కొనసాగిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్‌పీఐ రెండు తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి డాక్టర్ చంద్రకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల మైసయ్య, ప్రధాన కార్యదర్శి తొంట బాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు కావేరి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏజాజ్ హుస్సేని తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 2 :తెలంగాణ రాష్ట్ర 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సనత్ నగర్ నియోజకవర్గం, పద్మారావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. పద్మారావు నగర్ డివిజన్ అధ్యక్షులు మెరుగు జగదీశ్వర్ తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎంపీ సునీల్, వేద్ ప్రకాష్ గుంటి శ్యాం, శ్రీకాంత్, రమేష్, రామకృష్ణ, సోలోమని, భీమ్ రావు, అనసూయ, నాగరాణి, డాక్టర్ శివలాల్, రమేష్, కొండల్, నారాయణ, రాజశేఖర్ రావు, హేమంత్ సింగ్, దినేష్, వినయ్ మహేష్, కాంతారావు సౌభాగ్య, పాండు, చంద్రకళ, నిరంజన్, శివ, శ్యామ్, వినయ్, మధుర వీరన్ పాల్గొన్నారు.



## పద్మారావునగర్ లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 2 : బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పద్మారావునగర్ లోని స్వామి వివేకానంద విగ్రహం, బన్సీలాల్ పేట్ సీసీ నగర్ లలో జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎస్.రాజు, వై.సురేష్ కుమార్, శివరామకృష్ణ, హరినాథ్, శ్రీనివాస్, కేఎం కృష్ణ, అమర్నాథ్, విద్య, రఘురాం, శ్రీకాంత్, సాయిరాం, గణేష్,సాయికిరణ్, రాజ్యలక్ష్మి, రాజు, డివిజన్ అధ్యక్షుడు మహేష్ పాల్గొన్నారు.



## మల్లాపూర్ లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

నాచారం, వార్త మిర్రర్ జూన్ 2

మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ చౌరస్తా లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు పాల్గొని జాతీయ పతాకం ఎగురవేశారు. అనంతరం తెలంగాణ తల్లికి పూల మాలలు వేశారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలం మన తెలంగాణ రాష్ట్రము. ఉద్యమ కారుల ఉద్యమ ఫలితం మన తెలంగాణ రాష్ట్రము అని, కెసిఆర్ దీక్ష ఫలితం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, కుంటి కృష్ణ, వాసుదేవ గౌడ్, ధర్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంస్థల విభాగాల నాయకులు, ఉద్యమ కారులు, పార్టీ శ్రేణులు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి అందుబాటులోకి వస్తే మెరుగైన వైద్య సేవలు లభిస్తాయి  ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం, వార్త మిర్రర్ జూన్ 2

మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపంలో నిర్మాణంలో ఉన్న 100 బెడ్ ఆసుపత్రి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి సమీక్షించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రి అందుబాటులోకి వస్తే మల్లాపూర్, నాచారం, కాప్రా, హబ్సిగూడ , చర్లపల్లి తదితర పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లభిస్తాయని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.....

మాదాపూర్ వార్త మిర్రర్ :



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది పాల్గొని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి తమ వంతు సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయ స్ఫూర్తిని చాటారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవా వేడుకలు....

మాదాపూర్ వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్  మాట్లాడుతూ..పదుల సంఖ్యలో సాగిన పోరాటాలు, వందలాది మంది అమరవీరుల త్యాగాల ఫలమే నేటి స్వరాష్ట్రం. ఎందరో ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరిన ఈ పవిత్రమైన రోజున, తెలంగాణను మరింత ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్లడానికి మనమంతా పునరంకితం కావాలి. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ఉమ్మడి మాదాపూర్ డివిజన్ ప్రజలందరికీ ప్రగతిశీల తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.?ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పార్టీ ముఖ్య నాయకులు బిక్షపతి ముదిరాజ్.మధుసూదన్ రెడ్డి,రాధాకృష్ణ రెడ్డి, నాదిశ్వర్, రమేష్ రెడ్డి, పోల్ రెడ్డి ,వెంకటేశ్వరావు, రాఘవ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,రహీమ్ షా అలీ,రాహుల్, శ్రీను,బాబు భాయ్,శారీఫ్,సలీమ్ ఖాన్,షేక్ ఇమ్రాన్, షేక్ బాబు మియా, గౌస్, రావుఫ్,సలీమ్, ఇమ్రాన్, అరవింద్,నర్సింహా, రామకృష్ణ, సుధాకర్, చిన్న నర్సింహా, రాజు,బాలరాజు, సలీమ్ భాయ్, వసంత్ నాయుడు, వినోద్ రెడ్డి, భరత్ రెడ్డి,కృష్ణం రాజు, అభి, రాజు, నీలేష్, శ్రీకాంత్, బంటీ,అఖిల్,వినోద్ యాదవ్, మరియు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ అభివృద్ధిలో పోలీసుల పాత్ర కీలకం...

### సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్.....
### అభివృద్ధి, భద్రతలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శం....
### ప్రజల భద్రతే అభివృద్ధికి పునాది...





సైబరాబాద్ వార్త మిర్రర్ : 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జూన్ 2, 2026న సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పరేడ్ కమాండర్ నుండి పోలీసు గౌరవ వందనాన్ని సీపీ స్వీకరించారు. తదనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది సమక్షంలో తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' ఆలపించడంతో కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో 29వ రాష్ట్రంగా 2014 జూన్ 2న ఆవిర్భవించిన తెలంగాణ నేడు దేశవ్యాప్తంగా నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వేదికగా నిలిచిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఆర్థికాభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన వంటి అనేక రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీపీ తెలిపారు. గత పదేళ్లలో తెలంగాణ పోలీసులు అనేక జాతీయ స్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలవడం రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిభకు నిదర్శనమన్నారు. ప్రజలకు భద్రత కల్పించడంలో, పెట్టుబడులను ఆకర్షించడంలో, అభివృద్ధికి అనుకూల వాతావరణం సృష్టించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో సైబరాబాద్ ఒకటి అని డా.ఎం. రమేష్ తెలిపారు. ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, తయారీ పరిశ్రమలు, విమానాశ్రయం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మెట్రో రైలు, ఫ్లైఓవర్లు వంటి ప్రాజెక్టులు తెలంగాణను జాతీయ స్థాయిలో ప్రత్యేక స్థానంలో నిలబెట్టాయన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి, దేశాల నుంచి తెలంగాణకు వస్తున్న ప్రజలకు భద్రత, రక్షణను కల్పించడం పోలీసుల బాధ్యత అని పేర్కొంటూ, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని సూచించారు.హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్, తలసరి ఆదాయం వంటి కీలక సూచీలలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతి ప్రతి తెలంగాణ వాసి గర్వించదగ్గ విషయమని సీపీ అభివర్ణిశీచారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు. పోలీసుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అలాగే బలిమెల ఘటనలో అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం ఇంటి స్థలాలను కేటాయించడం పోలీసు కుటుంబాల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి మహోన్నత సేవా పతకాలు, ఉత్తమ సేవా పతకాలు మరియు సేవా పతకాలను సీపీ చేతుల మీదుగా ప్రదానం చేశారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా 2026 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది ఎంపికయ్యారు. మహోన్నత సేవా పతకానికి అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. రవికుమార్, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి. అశోక్ ఎంపిక కాగా, ఉత్తమ సేవా పతకాలకు ఎస్ఐలు కె. శ్రీనివాస్, ఎస్. రాంబాబు, మహ్మద్ హాజీ మియా, ఏఆర్ఎస్ఐ కృష్ణ నరేడ్ల, ఏఎస్ఐ వి. వెంకట సూర్యనారాయణ రాజు ఎంపికయ్యారు. అదేవిధంగా సేవా పతకాలకు సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన మరో 37 మంది అధికారులు, సిబ్బంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న వారిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అభినందిస్తూ, వారి సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో హైదరాబాద్ జిల్లా మహిళా మండలుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి షహీన్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వృద్ధాశ్రమం మరియు అనాథాశ్రమానికి చెందిన మొత్తం 28 మంది సభ్యులు (చిన్నారులు, సిబ్బంది) నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సీపీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి శ్రీమతి షహీన్ అఫ్రోజ్ మాట్లాడుతూ.., తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు సామాజిక పురోగతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ ఆమె అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించి, రాష్ట్ర ప్రగతి పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సైబరాబాద్ పోలీసుల ఆహ్వానం మేరకు ఈ వేడుకల్లో పాల్గొనడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., శేరిలింగంపల్లి డీసీపీ  సి. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, డబ్ల్యు అండ్ సీఎస్డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దే: ఎమ్మెల్యే మర్రి

### జేపీసీ వెంకన్న ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్, మల్కాజిగిరి :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మల్కాజిగిరి నియోజకవర్గ తెలంగాణ ఉద్యమ నాయకుడు  జేపీసీ వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం  మల్కాజిగిరి చౌరస్తాలో ఘనంగా  నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్ గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంచి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే  మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి చావంచల వరకు వెళ్లి వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్దే అని గుర్తు చేశారు. కెసిఆర్ పాలన రాష్ట్రానికి శ్రీ రామరక్ష అని పదేండ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ ది అన్నారు.కేసీఆర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ  మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావంతోనే తెలంగాణ కళ సకారమైందనీ, బిఆర్ఎస్ పార్టీ పుట్టడం వల్లే తెలంగాణ ప్రజలు, ఆత్మగౌరవంతో, సంతోషంగా,ముందుకు సాగుతున్నారన్నారు.కెసిఆర్  లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని అన్నారు. స్థానిక నేతలు ప్రజల ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పోరాడిన ఉద్యమకారులను వారి విశిష్ట సేవలను స్మరించుకుంటూ వారిని అభినందిస్తూ యావత్ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం  కెసిఆర్ చేసిన పోరాటం మరువలేనిదని గుర్తు చేసుకుంటూ అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేంతవరకు కేసీఆర్ వెంట నడిచి పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి



పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొస్తామని నాయకులందరూ ముక్తకంఠంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి , మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సునీత రాము యాదవ్, మురుగేష్, వీరేశం యాదవ్, ఖలీల్, అమీనుద్దీన్, చిన్న యాదవ్, నర్సింగ్, ఉపేందర్, నీలం సతీష్, కాటంరాజు, బాబు పటేల్, సిద్ది రాములు, కృష్ణమూర్తి గౌడ్, శేఖర్ గౌడ్, గంగాధర్ కృష్ణ, సైదులు, కృష్ణ గౌడ్,నరహరి, కరీం,రమేష్, భాగ్యనంద్, బిక్షపతి,రాము యాదవ్, సతీష్, సిక్క ప్రభాకర్,,  శ్రీనివాస్ గౌడ్ రాములు,పిట్ల శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, ఇస్మాయిల్, విఠల్ , జనార్ధన్, నవీన్, కుమార్, కిరణ్,శ్రీకాంత్, రజనీ గౌడ్, జ్ఞానేష్, ఫరీద్, నవాబ్, ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్ రావు,శ్రీధర్, లక్ష్మణ్, శ్రీధర్, దేవా సంధ్య, వైశాలి, శాలిని, అనిల్, రామచందర్, పిఎస్ శ్రీనివాస్, నర్సింగ్ రావు, వంశీ, శ్రీనివాస్, ఉమాపతి, మల్లేష్, జంగా రాజు, బాబన్న, వెంకటేష్, వహీద్, వేణు యాదవ్, సురేష్, బాలకృష్ణ, సాయి, జోగు శ్రీనివాస్, దినేష్, సత్తయ్య, శంకర్, వెంకటేష్, విక్రమ్,రాంబాబు,మధు, కృష్ణ,ప్రభాకర్,మరియు భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిల్పారామం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవా వేడుకలు....

మాదాపూర్ వార్త మిర్రర్ :  శిల్పారామం

మాదాపూర్ లో  తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా  మంగళవారం  సృజన కల్చరల్ మరియు లిటరరీ ఆర్గనైజషన్  చైర్మన్ శ్రీమతి అంజనా చౌదరి  రెండు రోజుల  "తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను"  శిల్పారామం యంపీ థియేటర్ లో నిర్వహిస్తున్నారు..  డాక్టర్ మైథిలి అనూప్ బృందం మోహినియాట్టం, శ్రీమతి అర్చన మిశ్ర  బృందం కథక్ నృత్యం, శ్రీమతి వైదేహి సుభాష్ వారి బృందం భరతనాట్యం, శ్రీమతి దింపే బైస్య సత్రియా నృత్యం, శ్రీమతి సౌమ్య బైనిక్ గౌడీయ నృత్యం, శ్రీమతి అర్పిత పాణి బృందం ఒడిసి నృత్యం, శ్రీ టెక్రామ్ వర్మ బృందం బైగా నృత్యం,  శ్రీమతి శ్రోభన మిశ్రా మణిపురి డాన్స్ ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీమతి సౌమ్య మిశ్రా  ఐపిఎస్  , స్పెషల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ , కల్చర్ అండ్ టూరిజం  శ్రీమతి వాణి ప్రసాద్  ఐఎఎస్ ,  స్పెష్రల్శీ డిప్యూటీ కలెక్టర్ మేడ్చల్ మల్కాజిగిరీశ్రీమతి  చంద్రావతి  ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారు లను అభినందించారు.



# ఇసుకాబావి లాలాపేట్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్  జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇసుకాబావి లాలాపేట్ ప్రాంతంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి తెలంగాణ వాసి బాధ్యత అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, రాష్ట్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజలింగం, సునీల్ ముధిరాజ్, కురెల్లి నాగరాజ్ గౌడ్, మల్లికార్జున్, ఎర్ర నాగు, గిరి, నాగేశ్వరరావు, వేణుగోపాల్ రెడ్డి, గౌస్, వనజ, స్టాలిన్, పద్మ, మనేమ్మ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలి: జింకల మల్లేష్





సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తార్నాక సండే మార్కెట్ ప్రాంతంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు జింకల మల్లేష్ మాట్లాడుతూ, దశాబ్దాల పోరాటం, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ నాయకత్వం, ఉద్యమకారుల అంకితభావం తెలంగాణ సాధనలో కీలకపాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. అమరవీరుల ఆశయాలను సాకారం చేసేందుకు సమాజంలోని అన్ని వర్గాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాలనీ వాసులు, ఆటో కార్మికులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామ్, బంగారి సాయికుమార్, జోగు రాకేష్, జోగు బిక్షపతి, గుర్రం హరీష్, గంగాధరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ నినాదాలతో ప్రాంతమంతా మార్మోగగా, కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# కేసీఆర్ నాయకత్వం.. విద్యార్థులు, ఉద్యమకారుల త్యాగాలతో సాకారమైన తెలంగాణ

### ఉప్పల వెంకటేష్





కల్వకుర్తి, జూన్ 2 వార్త మిర్రర్ (ప్రతినిధి): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధన కోసం విద్యార్థులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలకు ఫలితంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్థూపానికి పాలాభిషేకం చేసి ఘనంగా స్మరించుకున్నారు. తదుపరి కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణంలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత 78 రోజులుగా ఉచితంగా నిర్వహించిన అంబలి కేంద్రం, చలివేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుభాష్‌నగర్ కాలనీకి చెందిన సల్మా అనే మైనార్టీ కుటుంబం గృహ నిర్మాణ సమస్యను తెలుసుకొని వారి ఇంటిని సందర్శించి, ఇల్లు నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కల్వకుర్తి--తిరుపతి జాతీయ రహదారిపై వడ్లను ఎండబెడుతున్న రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు పండించిన ధాన్యం, పంటలను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో వెంటనే నగదు జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నాయకుడు తర్నికల్ వాసి సురేష్ గౌడ్‌ను ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో సూర్యప్రకాశ్ రావు, భావండ్ల మధు, కౌన్సిలర్లు రాము నాయక్, సుశీల, ఈశ్వరయ్య, మనోహర్ రెడ్డి, దారమోని గణేష్, ఆర్య వైశ్య సంఘం నాయకులు శ్రీనివాసులు, ప్రసాద్, పూరి రమేష్, పలువురు సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయం లో జాతీయ జెండా ఎగురవేసిన -ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్

### కలెక్టరేట్‌లో ముఖ్య అతిథిగా హాజరైన- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ కార్యాలయం మరియు కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన ఎస్పి, కలెక్టరేట్ లో ముఖ్యఅతిథిగా హాజరైన శాసలమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మరియు రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లాలో ముందుగా అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించిన గుత్తా సుఖేందర్ రెడ్డి కలెక్టర్ అనురాగ్ జయంతి ౘ ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ అనంతరం కలెక్టరేట్‌కు చేరుకోగానే పోలీసు బలగాలు గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) సమర్పించాయి. అనంతరం గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అనేక మంది చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అన్ని రంగాల్లో సాధించిన అభివృద్ధిని వివరించారు. రాష్ట్ర పురోగతిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మరియు రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత మరియు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాల సాధనలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు

# ట్రిబుల్ ఐటీ విద్యార్థులకు చేయూత

### 30 వేల ఆర్థిక సహాయం అందజేస్తున్న తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ అబుదాబి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 2జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన నిరుపేద ప్రతిభా గల విద్యార్థులైన నేత గిరి సంజన, రాజు దీపక్ ల ట్రిబుల్ ఐటీ చదువు కోసం అబుదాబిలోని తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులంతా కలిసి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించగా మంగళవారం పాత్రికేయుడు శ్రీకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ అబుదాబి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, మాజీ సర్పంచ్ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, నాయకులు జక్కుల ప్రసాద్, మహేందర్ గౌడ్, అన్నవేని వేణు, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, కూరగాయల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### .....అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి: బండ శివారెడ్డి



సికింద్రాబాద్, జూన్ 2 (వార్త మిర్రర్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు బండ శివారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండ శివారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన అనేది లక్షలాది మంది ప్రజల ఆకాంక్షల ఫలితమని, ఎన్నో సంవత్సరాల పోరాటం, వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, వందలాది మంది యువత ఆత్మబలిదానాల ద్వారా తెలంగాణ ఆవిర్భవించిందన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను, త్యాగాలను ప్రతి తెలంగాణ పౌరుడు స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలను ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు, ఆర్థిక సహాయం, గృహ వసతి, విద్యా సదుపాయాలు కల్పించే చర్యలను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా, మహిళలకు భద్రత, సామాన్య ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు. తెలంగాణ సాధన స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బండారు ఉపేందర్ యాదవ్, కరుణాకర్, సుబ్బారావు, వీరన్న, రమువర్మతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్ సభను విజయవంతం చేయాలి: మాజీ వార్డు సభ్యుడు పి. యాదగిరి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 2 : బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకు నిర్వహిస్తున్న పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ వార్డు సభ్యుడు పి. యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నేడు ఉదయం సితాఫలమండిలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టి. రామారావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వ నమోదు ప్రక్రియ, సంస్థాగత బలోపేతంపై కేటీఆర్ కార్యకర్తలకు మార్గనిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని యాదగిరి పిలుపునిచ్చారు. హెడ్డెన్: సితాఫలమండి కేటీఆర్ సభకు భారీగా తరలిరావాలి పార్టీ శ్రేణులకు మాజీ వార్డు సభ్యుడు యాదగిరి పిలుపు

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 2

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద తెలంగాణ ఆశయ సాధనలో అమరులైన వీరులకు నివాళులర్పించి జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ బిజెపి పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, ప్రధాన కార్యదర్శులు కూనరపు భూమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడ ధర్మపురి, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, సింగని సతీష్ బుడగం శ్రీకాంత్, జోగ గంగారాజం, వాసం నరసయ్య, దాసరి సంతోష్, ఐదో వార్డ్ కౌన్సిలర్ కునారపు మానస, తోపారపు సురేష్, వేముల రాము, పల్లికొండ భీమలింగం, తిరుపతి నాయక్, రవి కిరణ్, ఎల్లా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పేదల బస్తీలో అన్న ప్రసాద వితరణ



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో పేదల బస్తీలో ఉదయపు అల్పాహార సేవా కార్యక్రమం నిర్వహించ బడింది. “జై తెలంగాణ” నినాదాల మధ్య పేదలు ఆనందం గా అల్పాహారం స్వీకరించారు. ఈ సేవా కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవ సమితి అధ్యక్షులు, సమితి సభ్యులు ,అధికారులు అందరూ పాల్గొని, జై తెలంగాణ నినాదాలతో సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కల్వకుర్తి, జూన్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఊర్కొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం బీజేపీ కట్టుబడి పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 2

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ యాదవనేని రాజలింగం జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, సంఘ వైస్ చైర్మన్ బత్తుల మహా దేవయ్య, సంఘ డైరెక్టర్లు మిట్టపల్లి వెంకటేశ్వరరావు, ఏనుగు జితేందర్ , పిడుగు రాజిరెడ్డి, పల్లికొండ గంగాధర్, పిడుగు రాంరెడ్డి, దండవేణి బక్కయ్య, కట్ట చంద్రకళ, నక్క గంగు , సీఈఓ ఉపేందర్, సిబ్బంది సురేష్, గంగాధర్, నాగరాజు, రైతులు కాటి పల్లి చిన్నారెడ్డి, కొమ్ముల గంగారెడ్డి, బద్దం రాజారెడ్డి, ఓర్రే నర్సయ్య. తదితరులు పాల్గొన్నారు.



## మాల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 2

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామం లో మాల సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా మ్యకల గంగాధర్, ఉపాధ్యక్షులు గా మ్యకల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా గోరువంతుల రాజేష్, కోశాధికారి గా మ్యాకల రాజారెడ్డి, కోలకానిగా మ్యకల గోపాల్ లు ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు అక్కవత్తుల అభి కృష్ణ, కాయితి సంజీవ్, రఘు, సురేష్, మ్యాకల శ్రీను, ఇంద్రా ప్రభాకర్, రాకేష్ పాల్గొన్నారు.